GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID :sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు





సోమవారం 27-07-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





## పారదర్శకత, జవాబుదారీతనం మంటగలిసినట్లేనా?
## గ్రామ అభివృద్ధిలో పని చేసే సెక్రటరీపై ఇప్పటికి చర్యలు శూన్యం..

నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):

ప్రభుత్వ వ్యవస్థలో పని చేస్తున్న కొందరు ఉద్యోగులపై వివిధ ఆరోపణలు, కేసులు నమోదైనా, వాటిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతోందనే విమర్శలు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. జిల్లాలోని పేరుమోసిన ఓ నియోజకవర్గ పరిధిలో, పంచాయతీకి సంబంధించి ఓ ఉద్యోగిపై, గత కొన్ని సంవత్సరాల క్రితం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదై, ఏళ్లు గడుస్తున్నా, ఇప్పటివరకు శాఖాపరంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.! కోర్టులో విచారణలు జరుగుతున్నా, సంబంధిత శాఖ తరపున చర్యలు మాత్రం కనిపించడం లేదని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు, మైనర్లకు సంబంధించిన సున్నితమైన అంశాల్లో, నిందితులుగా ఉన్న వారిపై వేగంగా చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి. “చట్టం ముందు అందరూ సమానమే” అనే సూత్రం అమలు కావాలంటే, ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ అధికారులపై కూడా, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను పరిశీలించి, నిబంధనల ప్రకారం శాఖాపరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.!

**పూర్తి ఆధారాలతో మరో కథనం ద్వారా మీ ముందుకు**
**నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది..**




## సేవలో సానుభూతి - ‘బ్రీత్ అనిమల్ షెల్టర్’లో
# హృదయాన్ని హత్తుకున్న సేవా కార్యక్రమం

క్రైమ్ మిర్రర్ ఐబీఎస్ హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ ఉమెన్ డెవలప్‌మెంట్ (సి డబ్ల్యు,డి మరియు క్లబ్ ఆయినా సంయుక్త ఆధ్వర్యంలో, టీమ్ న్యూస్‌వైర్, ఇన్ఫాయి బ్లూస్ మరియు క్లబ్ నజారియా సహకారంతో జూలై 26న దుండిగల్‌లోని బౌరంపేట్ ప్రాంతంలో ఉన్న బ్రీత్ అనిమల్ షెల్టర్లో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి వాలంటీర్లు నిరాశ్రయ, గాయపడిన, రక్షించబడిన మూగజీవులకు ఆహారం అందించడం, వాటితో సమయం గడపడం, షెల్టర్ నిర్వహణలో సిబ్బందికి సహకరించడం వంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో జంతువుల పట్ల ప్రేమ, దయ, సామాజిక బాధ్యత వంటి విలువలను ప్రత్యక్షంగా అనుభవించే అవకాశం వారికి లభించింది. షెల్టర్‌లో గాయపడిన, విడిచిపెట్టబడిన జంతువులకు అందిస్తున్న వైద్య సేవలు, సంరక్షణ, పునరావాస కార్యక్రమాలను విద్యార్థులు పరిశీలించారు. ప్రతి జంతువు వెనుక ఉన్న జీవిత కథలను తెలుసుకుని భావోద్వేగానికి లోనయ్యారు.



### సేవలో సానుభూతి - 'బ్రీత్ అనిమల్ షెల్టర్'లో

# హృదయాన్ని హత్తుకున్న సేవా కార్యక్రమం

వాటి ఆరోగ్యం, పోషకాహారం, పునరుద్ధరణ కోసం జరుగుతున్న నిరంతర కృషిని షెల్టర్ నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా బాధ్యతాయుతమైన పెంపుడు జంతువుల సంరక్షణ, జంతు సంక్షేమం, అలాగే జంతువులను కొనుగోలు చేయడం కంటే రక్షించబడిన జంతువులను దత్తత తీసుకోవడం ఎంత ముఖ్యమో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందేశాలు విద్యార్థుల్లో జంతు హక్కుల పట్ల మరింత చైతన్యాన్ని పెంపొందించాయి. ఈ సేవా కార్యక్రమం ద్వారా జట్టుగా పనిచేయడం, నాయకత్వ లక్షణాలు, పరస్పర సహకారం, మానవీయ విలువలు మరింత బలోపేతమయ్యాయి. ప్రేమ, కరుణ, సేవాభావం ప్రతి జీవి జీవితంలో మార్పు తీసుకురాగలవనే సందేశాన్ని ఈ కార్యక్రమం సమాజానికి చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో శరణ్య, వినీత, కీర్తి, యద్నేశ్, దిశ, కబీర్, అక్షుణ్, సుష్మ, స్నేహ సమన్వయ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. అలాగే సి.డబ్లు,సి, క్లబ్ ఆయినా, టీమ్ న్యూస్‌వైర్, ఇన్ఫాయి బ్లూస్ సభ్యులు మరియు జూనియర్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమ విజయానికి విశేషంగా కృషి చేశారు. సామాజిక బాధ్యతతో కూడిన, కరుణతో నిండిన సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## యువతకు ఆదర్శం కుంజా సూర్య



క్రైమ్ మిర్రర్,మంగపేట నిత్యం పేద ప్రజలకు అందుబాటులో వుంటూ పార్టీలకు అతీతంగా యువతను చదువుతో పాటు క్రీడాలలో ప్రోత్సాహాన్ని అందిస్తున్న యువనేత కుంజా సూర్య యువతకు ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాడిశ ఆదినారాయణ అన్నారు. ఆదివారం ఆయన జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని అంబెద్కర్ సెంటర్ వద్ద మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బాడిశ ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిగా ముఖ్య అతిధిగా మండల అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాడిశ ఆదినారాయణ ఆధ్వర్యంలో కస్తూర్బా వృద్ధశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్న అంటే హక్కున చేర్చుకొని కష్టాల్లో నేనున్న అంటూ భరోసా నిచ్చే నాయకుడు, తండ్రి ఆశయాలను తల్లి అడుగు జాడల్లో నడుస్తూ జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పెద్ది నర్సింహరావ్,జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహరావ్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు చాద మల్లయ్య,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు టీవీ హిదాయతుల్లా,సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ,సీనియర్ నాయకులు మసిరెడ్డి వెంకట్ రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ గౌరవ అధ్యక్షుడు కుర్సం రమేష్, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు నూతనకంటి రాజు,మండల యూత్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ భూక్యా కుమార్, మీడియా ఇంచార్జి బసరికారి నాగార్జున,యూత్ సహాయ కార్యదర్శి బిల్పటి నరేష్, ప్రచార కార్యదర్శి మూగల చంటి మరియు మండల యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రస్‌పల్లి గ్రామ రజక సభ

**గ్రామాల్లో భూమి కేటాయించి దోబి ఘాట్, కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయాలి: గోపి రజక**

**గ్రామాలలో రజకులు ఐక్యతగా ఉండాలి: కేతూరి శివన్న**

**మహిళలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి : రామకృష్ణ**

**ప్రజా హృదయ నేత శేఖర్ రెడ్డి,ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తానని హామీ**



చంద్రస్ పల్లి, జులై 26 (క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజక వృత్తిదారులు ఉతకటానికి , మీటింగ్ పెట్టుకోడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు కాబట్టి ఒక ఎకర భూమి కేటాయించి దోబి ఘాట్ , కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కోరారు. మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం చంద్రస్ పల్లి గ్రామ రజక సభ గ్రామ అధ్యక్షులు సి. ఆంజిలయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామ రజక సభకు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వైనాల లింగన్న ; గౌరవ అతిథిగా శేఖర్ రెడ్డి; విశిష్ట అతిథులుగొ జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి సి. సతీష్, జిల్లా నాయకులు భీమన్న,నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షులు మడివాల కృష్ణ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్,కోయిల్ కొండ మండల అధ్యక్షులు రామకృష్ణ, బస్వపూర్ గ్రామ సర్పంచ్ హన్మంతు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లాలోని రజక కులస్తులు ఐక్యమత్యంగా ఉంటూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరారు. గ్రామ సేవకులు శేఖర్ రెడ్డి స్పందిస్తూ చంద్రస్ పల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మండల అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ మహిళలపై హత్యలు హత్యాచారాలు , అవమానాలు జరుగుతున్నాయి కాబట్టి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సభకు హాజరైన అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షులు చీమలకొండూరు యాదగిరి, గ్రామ ఉపాధ్యక్షులు రాంచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి సి. రవీందర్ , గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, సలహాదారులు వెంకట్ రాములు రేణుక , లక్ష్మమ్మ,సంతోష, నాగమణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడిగా

# మాదిగలకు అవకాశం ఇవ్వాలి: ఎమ్మార్పీఎస్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 26(క్రైమ్ మిర్రర్): బిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మండల కమిటీ అధ్యక్షుడిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ఏర్పడ్డప్పటినుండి చౌటుప్పల్ మండలంలో ఒక్కసారిగా కూడా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు మండల అధ్యక్ష పదవి ఇవ్వకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. ఆ పార్టీలో అధ్యక్ష పదవి చేపట్టే అన్ని అర్హతలు ఉన్న వ్యక్తులు మండల స్థాయిలో చాలామంది ఉన్నా కానీ వాళ్ళని కేవలం ఓట్లు వేయించే కార్యకర్తలుగా మాత్రమే పార్టీ వాడుకుంటుందని ఆయన అన్నారు. మండలంలో మాదిగ సామాజిక వర్గం ఓట్ల అధిక సంఖ్యలో ఉన్న విషయం బిఆర్ఎస్ పార్టీ ఆలోచించాలని అన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు కూడా మండల పార్టీలో మాదిగలకు సముచిత న్యాయం కల్పించలేదని ఆయన అన్నారు . మాదిగలను ఓటర్లుగా మాత్రమే చూస్తూ వాళ్లకు కనీసం ముఖ్య పదవులను ఇవ్వడానికి ఆ పార్టీ నాయకత్వం ఇష్టపడటం లేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఇప్పటికైనా పునరాలోచన



చేసి ఖచ్చితంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికే మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

### ఎమ్మెల్యే యాదయ్య సహకారంతో రూ.5 లక్షల

# భూగర్భ మురుగు నీటి కాలువ పనులకు శ్రీకారం

### శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్

క్రైమ్ మిర్రర్ – శంకర్‌పల్లి శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు చిన్న శంకర్‌పల్లిలో, ఎమ్మెల్యే యాదయ్య సహకారంతో రూ.5 లక్షల నిధులతో చేపట్టనున్న భూగర్భ మురుగు నీటి కాలువ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, వార్డులో పారిశుద్ధ్య సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూగర్భ మురుగు నీటి కాలువ నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్వేత పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు ఉషా కిరణ్ విజయ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, నాయకులు రవీంద్రరెడ్డి, భాస్కర్, నర్సింలు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి,యువజన ఉద్యమ విజయానికి నిదర్శనం

**-ఉద్యోగ, ఉపాధి అవకాశాలకై పోరాడుదాం.**

**-ఆనగంటి వెంకటేష్ (డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి).**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 26(క్రైమ్ మిర్రర్): కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిన పరిస్థితి రావడం దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఐక్యంగా సాగించిన ఉద్యమ విజయానికి నిదర్శనమని, పోరాట స్ఫూర్తితో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలకై ఉద్యమిద్దామని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ పిలుపునిచ్చారు.

ఆదివారం రోజున భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయం భువనగిరి లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ, సీబీఎస్ఈ మూల్యాంకనంలో జరిగిన వైఫల్యాలు, సీయూఈటీ పరీక్షల నిర్వహణలో ఎన్‌టీఏ చేసిన తప్పిదాలు, విద్య కేంద్రీకరణ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు చేపట్టిన ఉద్యమాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్బంధంతో అణచివేయాలని ప్రయత్నించిందని విమర్శించారు. ఢిల్లీ పార్లమెంట్ మార్చ్ సందర్భంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై లాఠీచార్జీలు, బాష్పవాయువు ప్రయోగాలు, పెల్లెట్ దాడులు వంటి దమనకాండకు పాల్పడిందన్నారు. ఈ నిర్బంధాలను ఏమాత్రం లెక్కచేయకుండా ధైర్యంగా ఎదుర్కొని, తమ రక్తాన్ని చిందించి ఉద్యమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, యువతకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతోనే పోరాటం ముగియలేదని, దేశ విద్యా వ్యవస్థను కాపాడేందుకు విద్య కేంద్రీకరణ విధానాలను పూర్తిగా వెనక్కి తీసుకునే వరకు, ఎన్‌టీఏను రద్దు చేసే వరకు, జాతీయ విద్యా విధానం ( ఎన్‌ఈపి – 2020)ను ఉపసంహరించుకునే వరకు ఉద్యమాన్ని మరింత విస్తృతంగా కొనసాగించా ల్సిన బాధ్యత విద్యార్థులు,యువతపై ఉందని పిలుపునిచ్చారు.

అదేవిధంగా 2014లో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన మోదీ ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తవుతున్నా ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. ఉద్యోగాలు ఇవ్వలేని పాలకులు యువతకు సమాధానం చెప్పాల్సింది పోయి, "పకోడీలు, బజ్జీలు వేయడం కూడా ఉద్యోగమే" అని వ్యాఖ్యానించడం అత్యంత బాధ్యతారాహిత్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు బీజేపీ నాయకులు కూడా ఇదే ధోరణిని కొనసాగించడం దేశ యువత ఆకాంక్షలను అవమానించడమేనని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగాల కల్పనకై చర్యలు తీసుకోవలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఆ హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. బిస్వాల్ కమిటీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో రెండు లక్షలకు పైగా ఖాళీలు ఉన్నప్పటికీ నియామకాలను ఎందుకు చేపట్టడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రకటించనున్న 7 వేల పోలీసు పోస్టులు సరిపోవని, కనీసం 20 వేల పోస్టులతో పోలీసు నియామక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4, జూనియర్ లెక్చరర్ (జెల్ ), డిగ్రీ లెక్చరర్ (డీల్ ), డీఎస్సీతో పాటు అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేసి, దానికి అనుగుణంగా పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుక్రిష్ణ,జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్, దయ్యాల మల్లేష్, ఎండీ.సలీంసర్కార్, బండారు శ్రావణ్, జిల్లా కమిటీ సభ్యులు సుందర్, నత్తి నరేష్ లు పాల్గొన్నారు.




# కార్గిల్ వీరులకు ఘన నివాళి

**యువ శౌర్య సేన ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ నిర్వహణ**

క్రైమ్ మిర్రర్ – శంకర్‌పల్లి కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన భారత సైనికులకు యువ శౌర్య సేన ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. శంకర్‌పల్లిలోని యువ శౌర్య సేన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వీర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం "యే షూర్ వీరోంకా మార్గ్ హై", "భారత్ మాతాకీ జై", "జై హింద్", "వందే మాతరం" నినాదాలతో కార్యాలయం మారుమోగింది. ఈ సందర్భంగా యువ శౌర్య సేన వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్ లంటు యాదవ్ మాట్లాడుతూ, 1999లో పాకిస్తాన్ సైనికులు నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) దాటి కార్గిల్ పర్వత శిఖరాలను రహస్యంగా ఆక్రమించగా, వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్' పేరుతో సాహసోపేతమైన సైనిక చర్యలు చేపట్టిందని తెలిపారు. సముద్ర మట్టానికి 15 వేల నుంచి 18 వేల అడుగుల ఎత్తులో మంచు పర్వతాల మధ్య అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో యుద్ధం సాగిందని, ఈ యుద్ధంలో సుమారు 527 మంది భారత జవాన్లు వీరమరణం పొందారని పేర్కొన్నారు. భారత సైన్యం, భారత వాయుసేన సంయుక్తంగా పోరాడి 1999 జూలై 26 నాటికి శత్రువులను పూర్తిగా తరిమికొట్టి భారత భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుని త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాయని తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను ప్రతి భారతీయుడు ఎప్పటికీ మరువరాదని ఆయన అన్నారు. అనంతరం యువ శౌర్య సేన ఉపాధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ, దేశభక్తి ఒకరోజు కార్యక్రమానికే పరిమితం కాకుండా ప్రతి పౌరుడు దేశాభివృద్ధి, జాతీయ ఐక్యత, సామాజిక బాధ్యతల పట్ల ఎల్లప్పుడూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ ఉష, సభ్యులు హర్షిని, హనుమంతరావు, నరేష్, హర్షవర్ధన్, హరి హరన్, హేమంత్ కుమార్, క్లేరిస్సాతో పాటు చిన్నారులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారికి స్వీట్లు పంపిణీ చేశారు.

# 48వ డివిజన్లోతోట కుటుంబం ఆధ్వర్యంలో ఘనంగా ఆషాడమాసం బోనాలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి ఆర్ స్ మాజీ మంత్రివర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్.**

**ప్రత్యేక ఆకర్షణగా హైదరాబాద్ కే పరిమితమైన పోతురాజుల, శివసత్తుల విన్యాసాలు ఖమ్మం గుమ్మంలో**





క్రైమ్ మిర్రర్ ఖమ్మం: ఖమ్మం నగరంలోని 47 వ డివిజన్ లో వెలసిన శివ దుర్గ ఆలయంలో ఆషాడ బోనాలు సమర్పించే దిశగా తోట కుటుంబం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆషాడ బోనాల మహోత్సవంలో ఆదివారం 46, 47, 48 ప్రజలు బోనాలెత్తి టీ ఆర్ ఆర్ కాంప్లెక్స్ లో అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు జరిపించి డప్పు వాయిద్యాలత, పోతురాజులు, శివసత్తుల విన్యాసాలతో కోలాహాలంగా భారీ ఊరేగింపుగా వందలాదిమంది భక్తులతో అమ్మవారి ఆలయంలో బోనాలు సమర్పించడం జరిగింది. ఈ బోనాల పండుగ సంబరాలలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని బోనాలెత్తి ఊరేగింపుగా అమ్మ వారి ఆలయంలో బోనాలు సమర్పించి అమ్మవారి దైవదర్శనం అనంతరం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా తోట కుటుంబం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేస్తున్న ఈ ఆషాడ బోనాల సమర్పణ మన సంస్కృతి సాంప్రదాయానికి పెద్దపీటని ఆ అమ్మవారి కృపా కటాక్షములు మనకి ఎల్లప్పుడూ ఉండాలని ఆ తల్లి చల్లని దీవెనలతో మనమంతా నిండు నూరేళ్లు, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుతూ ఇంత ఘనంగా ఆషాఢ బోనాల పండుగ మహోత్సవ నిర్వహిస్తున్న తోట కుటుంబ సభ్యులకు బోనమెత్తిన మహిళలకు, వందలాదిగా తరలివచ్చిన భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజి సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, మాజీ జిల్లా అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి,రాజేసీ విద్యాసంస్థల అధినేత గుండాల కృష్ణ, మున్నూరు కాపు సంఘ నాయకులు ఆకుల గాంధీ, పొదిల రవికుమార్, శీలంశెట్టి వీరభద్రం, పారా నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్లు కనకం భద్రం, మాటేటి రామారావు, మాటేటి నాగేశ్వరరావు మాటేటీ కిరణ్, తోట రమేష్, టీఆర్ఆర్ యమ్ స్ .ఆర్తో సర్జన్ తోట లక్ష్మణ్, వెంకట్,చేతి కృష్ణ, బాబా కిషన్ నాయక్, నిరంజన్,కునుపూరి మహేష్,రవీందర,నవీన్ గోపాల్,వీరందర్, మోటే కుమార్, గాలి లక్ష్మణ్ బండా వెంకటేష్ మరియు తోట కుటుంబ సభ్యులు అభిమానులు ఆత్మీయులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియపై డివిజన్ అధ్యక్షులతో సమావేశమైన యేల్మెటి అమరేందర్ రెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజికవర్గంలోని బాలాపూర్, బడంగ్‌పేట్, నాదర్‌గుల్, మీర్‌పేట్, జిల్లెల్గూడ మరియు ప్రశాంతి హిల్స్ డివిజన్ అధ్యక్షులు మరియూ సర్ ఇంచార్జిలతో విడి విడిగా సమావేశం నిర్వహించిన సర్ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ పరిశీలకులు యేల్మెటి అమరేందర్ రెడ్డి. ఆగస్ట్ 3వరకు చేపట్టే ఓటరు సవరణ ప్రక్రియలో తప్పకుండ పని చేయడంతో పాటు, మీ బూతులలో ఇంటి పెద్ద ఫోన్ నంబర్, ట్రాన్స్‌ఫర్ అయిన ఓట్ల వివరాలు, చనిపోయిన వారి డేటాను ఖచ్చితంగా బిఎల్ఓల దగ్గర సేకరించాలని, ఇప్పటి వరకు ఆన్‌లైన్ అయిన వివరాలను తెలుసుకోవడంతోపాటు, అందరూ సమన్వయంతో పని చేయాలని అమరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, బంగారి అశోక్, పోరెడ్డి భాస్కర్ రెడ్డి, సామిడి గోపాల్ రెడ్డి మరియు ఇన్‌చార్జిలు ప్రశాంత్ రెడ్డి, జ్ఞానేశ్వర్ యాదవ్, సాకలి యాదయ్యా, గుల్షన్, చిక్కుల శివ ప్రసాద్ మరియు సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మోదుబావిగూడెం - ఉప్పలపహాడ్ - కప్రాయిపల్లి బి.టి రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు(ఎం),జూలై26/క్రైమ్ మిర్రర్:** హైదరాబాద్ బాబ్జారాహిల్స్ లో ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ప్రభుత్వ విప్ ఒ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యని గ్రామ ప్రజలు కలిశారు. ఈ సందర్భంగా కప్రాయిపల్లి నుండి మోదుబావిగూడెం మీదుగా ఉప్పలపహాడ్ వరకు 6 కి.మీ. బి.టి రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. గత కొంత కాలంగా ఈ రోడ్డు అధ్వానంగా ఉండటం వల్ల ఇరు గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనికి గాను ఇరు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపహాడ్ సర్పంచ్ చిన్నం బీరప్ప, మోదుబావిగూడెం మాజీ సర్పంచ్ కోల రాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోల నరేందర్, యూత్ అధ్యక్షులు కవిడే సందీప్, బబ్బూరి అనిల్, వంగల సుధాకర్, కవిడే మల్లేష్, కవిడే సురేష్, కవిడే నర్సింహ, ఉమేష్ చారి, బండ నరేందర్, గంధమాల అయోధ్య, లోడి శ్రీకాంత్ మరియు ఇతర గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం సీనియర్ సిటిజన్ టాస్క్ కమిటీ



**ఆత్మకూరు(ఎం),జూలై26/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం, తిమ్మాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కోసన లక్ష్మమ్మ సమక్షంలో, సీనియర్ సిటిజన్ టాస్క్ కమిటీ మండల అధ్యక్షులు లోడి శంకర్ గౌడ్ మరియు సిటిజన్ కార్యదర్శి కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సీనియర్ సిటిజన్ కమిటీని విజయవంతంగా ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ: అధ్యక్షులుగా తొల్పునూరి అంజయ్య గౌడ్;ఉపాధ్యక్షులుగా బొంత ఎల్లయ్య;ప్రధాన కార్యదర్శిగా దిగోజు నరసింహాచారి; సంయుక్త కార్యదర్శిగా నాగం మల్లారెడ్డి;ఖజానాదారుగా తొల్పునూరి అంజయ్య; సలహాదారుగా నాగం రామరెడ్డిలు నియామకం అయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, గ్రామంలోని సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం సమిష్టిగా సేవలందించాలని ఆకాంక్షిస్తున్నాము.

## ముత్యాలమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి





**మునుగోడు క్రైమ్ మిర్రర్ :**మునుగోడు గ్రామ పంచాయతీలోని బట్లకాల్వలో నిర్వహిస్తున్న ముత్యాలమ్మ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం బోనాల పండుగను భక్తులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముత్యాలమ్మ తల్లి దివ్య ఆశీస్సులతో మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందుల సత్యం,సర్పంచ్ నన్నూరి భూపతిరెడ్డి,,నాయకులు పగిల్ల సతీష్,జంగిలి సాంబయ్య,పొలగొని సైదులు గౌడ్,గజ్జెల బాలరాజు గౌడ్, యడవల్లి సురేష్ కుమార్, జిట్టగొని యాదయ్య,పూల వెంకన్న,దోటి కరుణాకర్, రమేష్,నల్లగొండ అంజి,బండారు శ్రీనివాస్,పందుల రాజేష్,కట్ట రాజు,బోయపర్తి సురేందర్,అయితగొని విజయ్ గౌడ్,ఉప్పునూతల శ్రీశైలం,పండ్లబండి సైదులు,నారగోని కిరణ్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**మౌలిక వసతుల కల్పనపై యంత్రాంగం దృష్టి పెట్టాలి**

**బోనాల పండుగ దృష్ట్యా ప్రతి దేవాలయానికి నిధులు కేటాయించాలి : కొలను శంకర్ రెడ్డి**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** రిజిస్ట్రేషన్ రేట్ల ఆధారంగా ఆస్తి పన్నును పెంచాలనే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకొని, ప్రస్తుతం కొనసాగుతున్న ఆస్తి పన్ను విధానానే కొనసాగించాలని, అలాగే బడంగ్పేట్ సర్కిల్లో మౌలిక సదుపాయాల కల్పన పెంచే విధంగా వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు బిజెపి రాష్ట్ర కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలను శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొలను శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆస్తి పన్ను పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, స్థానికంగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని, బడంగ్పేట్ సర్కిల్లో సరైన మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వ్యవస్థలు లేక ఇక్కడి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల ఏర్పాట్లను గాలికి వదిలేసి రాబడే లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తున్నదని, దీనివలన ప్రజలకు సరైన వసతులు అందకపోవడం మరియు వారిపై అదనంగా ఆస్తి పన్ను పేరిట ఆర్థిక భారాన్ని మోపడం సరైనది కాదని, అంతేకాకుండా ఈ మధ్యకాలంలో ప్రభుత్వ అధికారులు అవినీతి విషయంలో పట్టు పడడం ఆందోళనకరమని, ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక నిఘా పెట్టాలని, గతంలో బడంగ్పేట్ సర్కిల్లో జరిగిన అవినీతిపై విచారణ జరిపి కొంతమంది అధికారులను సస్పెండ్ చేసి చేతులు దులిపేసుకున్నారని, అసలు ఈ అవినీతి వెనుక ఎవరున్నారో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచే బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వం ఎటువంటి వివక్ష చూపకుండా ప్రతి దేవాలయానికి నిధులు కేటాయించి బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి శ్రేణులు దొడ్డి శ్రీశైలం, జోరల ప్రభాకర్, సుధాకర్, ప్రభాకర్ రెడ్డి, రామిడి శేఖర్ రెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, లక్ష్మణరాజూ, సంబే రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర-2 బ్రోచర్ ఘనంగా ఆవిష్కరణ

**-ఖమ్మంలో ఇండో క్వాతర్**

**శ్రీ జయ విలాసిని డెవలపర్స్ కొత్త అధ్యాయం**



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం 26 జూలై**

ఖమ్మం నగరానికి సమీపంలోని తనికెళ్ల గ్రామంలో, కలెక్టరేట్‌కు చేరువలో ఉన్న ఇండో క్వాతర్ మరియు శ్రీ జయ విలాసిని డెవలపర్స్ సంయుక్త ఆధ్వర్యంలో క్షేత్ర--2 బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఇండో క్వాతర్ వ్యవస్థాపకులు పోలిశెట్టి గిరి,శ్రీ జయ విలాసిని డెవలపర్స్ వ్యవస్థాపకులు కుంచపు రాంబాబు ముఖ్య అతిథులుగా హాజరై బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఇండో క్వాతర్ ప్రాజెక్టులను శ్రీ జయ విలాసిని డెవలపర్స్ టేక్‌ఓవర్ చేయడం ద్వారా రెండు సంస్థలు కలిసి ఖమ్మం రియల్ ఎస్టేట్ రంగంలో నూతన ప్రమాణాలను నెలకొల్పేలా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, నాణ్యమైన నిర్మాణంతో పాటు సామాన్యులకు అందుబాటు ధరల్లో ప్లాట్లను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఖమ్మం అభివృద్ధికి తోడ్పడే విధంగా వినూత్న ప్రాజెక్టులతో ముందుకు వస్తామని,వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టేలా సేవలందిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండో క్వాతర్ మరియు శ్రీ జయ విలాసిని డెవలపర్స్ డైరెక్టర్లు, మార్కెటింగ్ మేనేజర్లు,కస్టమర్లు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొత్తపేటలో ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్‌ను పరిశీలించిన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్

**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్,జులై 26:** కొత్తపేట డివిజన్ పరిధిలోని మారుతి నగర్‌లో భాగ్యనగర్ బ్రాహ్మణ సమాజం భవనంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) హెల్ప్ డెస్క్ను ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహాతో పరిశీలించారు.ఈ సందర్భంగా హెల్ప్ డెస్క్‌లో కొనసాగుతున్న ఓటరు నమోదు, ఓటరు వివరాల సవరణ, దరఖాస్తుల స్వీకరణ, ఫారాల పంపిణీ తదితర ప్రక్రియలను ఆయన పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన జోనల్ కమిషనర్, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హెల్ప్ డెస్క్‌కు వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, సందేహాలను తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ ప్రవాస్ అభియాన్ ప్రముఖ్, చైతన్యపురి డివిజన్ మాజీ



కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా, కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పాల్గొన్నారు. హెల్ప్ డెస్క్‌కు వచ్చిన ఓటర్లకు అవసరమైన సమాచారం అందిస్తూ, ఎస్ ఐ ఆర్ ప్రక్రియను సక్రమంగా పూర్తి చేసుకునేలా మార్గనిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించుకుని, అవసరమైన ఫారాలను సమర్పించి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బీఎల్‌ఓలు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## టౌన్ అధ్యక్షుడుగా సిలువేరు సుదర్శన్

**మునుగోడు క్రైమ్ మిర్రర్:**మునుగోడు పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా సిలువేరు సుదర్శన్ ఎన్నికయ్యారు ఆదివారం ఆ సంఘం నాయకులు మార్కండేయ దేవాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి సిలువేరు సుదర్శన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సుదర్శన్ మాట్లాడుతూ. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆపదలో ఉన్న ప్రతి చేనేత కుటుంబాన్ని ఆదుకుంటానని అన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మిర్యాల వెంకన్న, చెరుపల్లి యాదగిరి, అల్వాల వెంకన్న,సింగం వెంకటరమణ,సింగం సత్తయ్య సిలివేరు సత్తయ్య,మిర్యాల శ్రీనివాస్,కొంగరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్రి ప్రకాష్‌కు ఘన సన్మానం



**మంచిర్యాల జులై 26 (క్రైమ్ మిర్రర్)** వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రామగిరి బానేష్, వైస్ చైర్మన్‌గా జాలే రాయలింగు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్థానిక పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బద్రి ప్రకాష్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, మంచిర్యాల మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, మంచిర్యాల కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పోరేటర్ తూముల నరేష్, జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ సంగతి మురళి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి,టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో అండగా నిలిచిన స్నేహితులు

**ఆత్మకూరు(ఎం),జూలై26/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయగూడెం గ్రామానికి చెందిన జినుకల మల్లేష్ ఇటీవలే అనారోగ్య కారణాలతో అకాలమరణం పొందినారు.మల్లేష్ కుటుంబానికి కూరెళ్ల స్కూల్ 2002 బ్యాచ్ విద్యార్థులు అండగా నిలిచారు. మల్లేష్ ఇద్దరు పిల్లల పేరు మీద 43వేల రూపాయలు ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి చెక్ ను కుటుంబసభ్యులకు అందచేశారు. మల్లేష్ కుటుంబానికి భవిష్యత్ లోను అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లేష్ మిత్రులు జర్నలిస్ట్ పాండరి, లింగస్వామి, సతీష్ లు పాల్గొన్నారు.




### ఇచ్చిన మాటకు నిలబడి అభివృద్ధికి చిరునామాగా

## నిలిచిన ప్రజానాయకుడు బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు(ఎం),జూలై26/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, మండల కేంద్రంలోని శివాలయం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు సీసీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయిస్తున్న తెలంగాణ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరోసారి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.ఇప్పటికే మెయిన్ రోడ్ నుండి హైస్కూల్ వరకు డబుల్ రోడ్డుని పూర్తి చేసి,ఇప్పుడు హైస్కూల్ నుండి శివాలయం వరకు కూడా అభివృద్ధి పనులను పూర్తి చేయించడం ఆయన ఇచ్చిన మాటకు కట్టుబాటు, ప్రజల పట్ల ఉన్న బాధ్యతకు నిదర్శనం.ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ, అభివృద్ధినే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీర్ల ఐలయ్య నాయకత్వంలో ఆత్మకూరు మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోతుందనే నమ్మకం గ్రామ ప్రజల్లో మరింత బలపడుతోంది.మాట నిలబెట్టుకునే



నాయకుడు. ప్రజల హృదయాలను గెలుచుకున్న నాయకుడు. అభివృద్ధికి మారుపేరు బీర్ల ఐలయ్య.ఆయనకు మరిన్ని విజయాలు చేకూరాలని, తెలంగాణ రాష్ట్రానికి మరియు ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామనీ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కోరే మహేష్ కురుమ తెలిపారు.



### ఎస్సై లక్ష్మీనారాయణని మర్యాద పూర్వకంగా

## కలిసిన పల్లెర్ల చేనేత సహకార సంఘం పాలక వర్గం

**శాంతిభద్రతల విషయంలో పోలీసు సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలి**

**ఆత్మకూరు(ఎం),జూలై26/క్రైమ్ మిర్రర్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్ఐ లక్ష్మీనారాయణ ని చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు . ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు . పల్లెర్ల చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం , చేనేత సంఘం డైరెక్టర్లు గుర్రం మల్లేష్ , వట్నాల వెంకటేష్ , రాపోలు శ్వేత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

## గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరంలో సాయి సత్య వ్రతం



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం** ఖమ్మం గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరం 16వ గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా ఆదివారం శ్రీ సాయినాధునికి గోధుమలతో అభిషేకం,శ్రీ సాయి సత్య వ్రతం నిర్వహించారు.భక్తిశ్రద్ధలతో సుమారుగా 200 మంది జంటలు శ్రీ సాయి సత్య వ్రతం లో కూర్చున్నారు.జ్ఞాన సరస్వతి పుట్టపర్తి చాగంటి శ్రీ వెంపల అన్నాజి సాయిరాం చే (పుట్టపర్తి) ఆధ్యాత్మిక ప్రవచనములు జరిగాయి.ఈ కార్యక్రమానికి భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ శ్రీ చెరుకూరి కృష్ణమూర్తి,రాజ్యలక్ష్మి అతిధులుగా వచ్చారు . ఈ కార్యక్రమం మొత్తం మందిర చైర్మన్ శ్రీ వేములపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగాయి.మందిర ప్రధాన పూజారులు కిరణ్ శర్మ , జనార్ధన చార్యులు అర్వపల్లి నిరంజన్ పివిడి ప్రసాద్ కురు వేళ్ళ జగన్ మోహన్ రావు ,వేల్పూరి సత్యనారాయణ,డాక్టర్ వేములపల్లి నరేష్ , గన్నవరపు నాగేశ్వరరావు సిమెంట్ మురళి మరియు ఖమ్మం పుర ప్రముఖులు డాక్టర్స్ పాల్గొన్నారు .

# నూతన పెద్దమందడి మండల కుమ్మర యువజన సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక



## గౌరవ అధ్యక్షులు ఎస్ రాఘవేందర్ యువజన సంఘం అధ్యక్షుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి కె శేఖర్ కోశాధికారి కె శేఖర్

వనపర్తి జులై 26 క్రైమ్ మిర్రర్ తెలంగాణ రాష్ట్ర కుమార సంఘం అధ్యక్షులు నడికుడి జయంతి రావు.ప్రధాన కార్యదర్శి దయానంద్. వనపర్తి జిల్లా అధ్యక్షులు సుగురు రాములు. ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరుశరాముడు. పిలుపుమేరకై వనపర్తి జిల్లా. ఉపాధ్యక్షులు. వైయస్ రాజశేఖర్. కోశాధికారి. సుగురు శ్రీనివాసులు స్టీరింగ్ కమిటీ. సభ్యులు బొడ్డుపల్లి నరసింహ. బొడ్డుపల్లి వెంకటేశ్. పెద్దమందడి.సర్పంచ్ కుమ్మరి గంగమ్మ. రవి. పెద్దమందడి మండల కుమ్మర సంఘం అధ్యక్షుడు. ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం పెద్దమందడి మండల కుమ్మర యువజన సంఘం గౌరవ అధ్యక్షులు. ఎస్ రాఘవేందర్. అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్. ప్రధాన కార్యదర్శి కె శేఖర్. కోశాధికారి కె శేఖర్. ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన స్టీరింగ్ కమిటీ. జిల్లా బాడీ ఆధ్వర్యంలో నూతన యువజన సంఘం. గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి. పెద్దమందడి సర్పంచ్ గంగమ్మ రవి వారందరికీ శాలువలతో ఘనంగా సన్మానించారు. పెద్దమందడి సర్పంచ్ కుమ్మరి గంగమ్మ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు కుమార సంగం బలోపితం చేయడానికి ఐక్యతతో పోరాడుదామని ఆమె అన్నారు.మనకు కావలసిన హక్కులకు కోసం మనం పోరాడాలని ఆమె తెలిపారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు బొడ్డుపల్లి నరసింహ మాట్లాడుతూ. పదవులను బాధ్యతాయుతంగా భావించి గ్రామ మండల స్థాయిలో కుమ్మర సంఘం బలోపేతం చేయడానికి అందరం కలిసి పోరాడుదాం అని ఆయన అన్నారు మట్టి కుండలను. వాడకుండా రకరకాల స్టీల్ పాత్రలను ముందుకు తెస్తున్నారని ఆయన తెలిపారు అందుకొరకు మనము ఐక్యతతో పోరాడి మళ్లీ కుండాలను వాడే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో. వనపర్తి. టౌన్ కమిటీ గౌరవ అధ్యక్షులు బొడ్డుపల్లి మన్నెంకొండ. రూరల్ మండల్ అధ్యక్షులు శివ. వనపర్తి యువజన సంఘం అధ్యక్షుడు. గుణగంటి నరేందర్. జిల్లా నాయకులు. లక్ష్మీనారాయణ .రవి. రామకృష్ణ. శ్రీ రాజు. పవన్. పెద్దమందడి మండలం రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ ఎస్ భీమన్న. ఆర్టీసీ జయరాములు. కొండన్న. రాములు కృపాకర్. తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయం



**-లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోతు భద్రు నాయక్**

క్రైమ్ మిర్రర్ ఖమ్మం : కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయడం విద్యార్థుల విరోచీత పోరాట ఫలితమని ఇది విద్యార్థుల విజయమని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోతు భద్రు నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పదే పదే నీట్ పరీక్షలు లీక్ కావడం,ఆ తప్పులను సరి దిద్దుకోక పోవడం,ప్రశ్నించిన వారిపై పలు రకాల నిందలు వేయడం కేంద్రంలో అధికారం చేలాయిస్తున్నా బీజేపి నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు . ఇక నుండి ఇలాంటి ఆటలు సాగవని విద్యార్థుల విరోచిత పోరాటం ఒక గుణ పాఠం చెప్పిందని తెలిపారు.పొరుగు దేశాలు నేపాల్,బంగ్లాదేశ్ లలో కూడా ఇదే విధంగా విద్యార్దులు పోరాడి సాధించిన విజయాల నుండి మన దేశం లో ఇప్పుడు ఈ విజయం చూసి పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించే పునర్ ఆలోచన చేయాల్సిన అవశ్యకతను కలుగచేయడం శుభపరిణామం గా పేర్కొన్నారు.సీఏఏ ఎన్నార్సీ రైతుల ఉద్యమం వంటి పలు ఉద్యామాలు ఇప్పుడు ఈ పోరాటం.భవిష్యత్ ఉద్యామాలు,పోరాటలకు కొత్త దారి చూపించిందన్నారు.ఉద్యమ కారులు దీనినుండి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు .

# జిల్లా కో కన్వీనర్ గా నరేందర్ గౌడ్



మునుగోడు క్రైమ్ మిర్రర్: భారతీయ జనతా పార్టీ కార్మిక విభాగం సెల్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడుగా మునుగోడుకు చెందిన మాదగోని నరేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కన్వీనర్ అందే శ్రీనివాస్ నియామక పత్రాలు అందజేశారు.పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# సర్ ప్రక్రియలో అధికారుల సంఖ్యను పెంచాలి : కొలను శంకర్ రెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బిజెపి రాష్ట్ర కోపరేటివ్ సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి నేతృత్వంలో బాలాపూర్ మండల కేంద్రములో సర్ ప్రక్రియను పరిశీలించారు. ఓటరు సవరణ ప్రక్రియ మరింత పక్కగా, వేగంగా జరగాలంటే గ్రేటర్ మున్సిపల్ బిల్ కలెక్టర్ లను, మున్సిపల్ సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దించాలని బిజెపి రాష్ట్ర సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రతి భారత పౌరుడు ఓటు హక్కు కలిగి ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అక్రమంగా ఉంటున్న దేశ ద్రోహుల ఓట్లు తొలగించి భారతీయుల అందరి ఓట్లు ఉండే విధంగా ప్రభుత్వం చూడాలి అన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి శ్రేణులు దొడ్డి శ్రీశైలం, జోరల ప్రభాకర్, పి సుధాకర్, ఎం ప్రభాకర్ రెడ్డి , రామిడి శేఖర్ రెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి లక్ష్మణరాజూ, సంబే రవికుమార్ తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (టీజిసిజిటీఏ)

# ఖమ్మం జిల్లా సురేందర్ రెడ్డి ప్యానెల్ ఏకగ్రీవ ఎన్నిక

**-అధ్యక్షులుగా డా.పి. విజయ్ కుమార్**

**-కార్యదర్శిగా సూరంపల్లి రాంబాబు**

క్రైమ్ మిర్రర్ ఖమ్మం ఖమ్మం జిల్లా తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్(టీజిసిజిటీఏ) ఖమ్మం జిల్లా ఎన్నికలు స్థానిక యస్ఆర్ ఙబిజియన్ఆర్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించారు, ఎన్నికలలో డా కే సురేందర్ రెడ్డి ప్యానెల్ తరుపున అధ్యక్షులు డా. పి విజయ్ కుమార్, కార్యదర్శి సూరంపల్లి రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కోశాధికారి డా. ఎస్ శ్యామలా దేవి, ఉపాధ్యక్షులుగా డా.కుక్కల కార్తీక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,ఈ ఎన్నికలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ గోపి, మాజీ జిల్లా అధ్యక్షులు డా.ఎన్ మాధవరావు హాజరైనారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డా.ఎన్ గోపి మాట్లాడుతూ డా. కే సురేందర్ రెడ్డి గారి నాయకత్వంలో కళాశాల అధ్యాపకుల సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రభుత్వ సహకారంతో జీవో నెంబర్ 21 ద్వారా నియర్ కళాశాల సర్వీస్ ను పరిగణలోకి తీసుకొని కెరియర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ కి లబ్ధి పొందేలా సురేందర్ రెడ్డి కృషి చేశారని, క్యాడర్ కు సంబంధించిన అనేక అంశాల పరిష్కారానికి కృషి చేసిన ఈ నాయకత్వాన్ని ఎన్నుకోవటం అభినందనీయమని తెలియజేశారు. డా.ఎన్ మాధవరావు మాట్లాడుతూ నూతనంగా



ఎన్నుకోబడిన కార్యవర్గం అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర నాయకత్వంతో కలిసి పని చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఆగస్టు 2వ తారీఖు జరిగే రాష్ట్ర ఎన్నికలలో సురేందర్ రెడ్డి గారి నాయకత్వాన్ని బలపరుస్తూ ఏకాభిప్రాయంగా తీర్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా డి రమేష్ వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో డా. కే కిరణ్ కుమార్, డా.పానుగోటి రవికుమార్, డా.వి బ్రహ్మం, డా.బూరుగు శ్రీనివాస్,డా.డి సుజాత, డా.ఐ కిరణ్ కుమార్,పి శ్రీనివాస్, డా.ఎస్ బాబు,డా. దపూర్ణచంద్రరావు, డా.శ్యాం ప్రసాద్, డా.శ్రీనివాస్ కుమార్,సిహెచ్ మల్లేశం, డా డి అరుణ,డా.శ్రీరామ్ రాకేష్, కే.రవికుమార్,



డా.సిహెచ్ శ్రీనివాస్,డా.గంటయ్య గుప్తా,డా. సర్వేశ్వరరావు,సుజిత్ రెడ్డి, బి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్

# తెలంగాణ విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

## మద్దతుకై సిజెపి కార్యకర్తలకు ఆహ్వానం



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** పెగడపెల్లి: నీట్ పేపర్ లీకేజికి సంబంధించి కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన నిరసనకు మద్దతు తెలిపిన తెలంగాణ ముఖ్యమంత్రి విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యా శాఖ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలం నుండి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడం లేదని దీనివల్ల వేలాది మంది విద్యార్థులు తమ చదువు పూర్తి చేసుకున్న కూడా ప్రభుత్వం రీయింబర్స్మెంట్ ఇవ్వనందున కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు తమ వద్దనే ఉంచుకోవడం వల్ల చదువు పూర్తి చేసుకున్న యువత ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతే కాకుండా తెలంగాణలోని గురుకుల పాఠశాలలు అరవై శాతం అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని ప్రభుత్వం అద్దె కట్టలేని దుస్థితిలో ఉంటే పాఠశాలల యాజమాన్యాలు తాళాలు వేసిన ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని దున్నపోతు మీద వాన పడ్డట్లు ఉందని ఎద్దేవా చేశారు.ఇంత లోపభూయిష్టంగా విద్యా శాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారిని రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రం నుండి ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామాకై నిరసనలో పాల్గొన్న కాక్రోచ్ జనతా పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి రాజీనామా కోరుతూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తే బిజెపి పార్టీ మద్దతు తెలియజేస్తుందని లేదంటే బిజెపి పార్టీ చేపట్టే నిరసన కార్యక్రమాలకు ఆహ్వానిస్తే యూత్ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీతో పాటు కమ్యూనిస్టు పార్టీ కాక్రోచ్ జనతా పార్టీ నాయకులు మరియు సెక్యులరిజం ముసుగులో సంస్కరణ వాదులుగా చలామణి అవుతున్న ప్రకాశ్ రాజ్, ఉమర్ ఖలీద్,అరుంధతి రాయ్ లాంటి వారు మద్దతు తెలియజేసి జెన్ జడ్ ఉద్యమం ఇంతటితో ఆగొద్దన్న తెలంగాణ ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ఆహ్వానిస్తూ విద్యా శాఖను నిర్వీర్యం చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గద్దె దించేవరకు విద్యార్థుల భవిష్యత్ కు బంగారు బాటలు వేసేదాక పోరాడాలని పిలుపునిచ్చారు.మొన్నటికి మొన్న హెచ్ సి యూ, కే వి ఆర్ పార్కులో చెట్లు నరికితే నిరసనలు చేపట్టిన విద్యార్థులపై లాఠీలతో తాట తీస్తే తెలంగాణ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. పదవ తరగతి పాసైన విద్యార్థులకు 10,000 ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థులకు 20,000 డిగ్రీ పాసైన విద్యార్థులకు 50,000 పీజీ పాసైన విద్యార్థులకు లక్ష రూపాయలు బి.టెక్ ఎం.టెక్ లాంటి కోర్సుల్లో పాసైన విద్యార్థులకు 5 లక్షల రూపాయలు ఇస్తామని మోసం చేసిన విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డిపై జెన్ జెడ్ ఉద్యమకారులు రాజీనామా చేసే వరకు వదిలిపెట్టకూడదని అన్నారు.ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి మాజీ అధ్యక్షుడు గంగుల కొమురెల్లి మండల నాయకులు తోడేటి గట్టయ్య,తడగొండ శ్రీనివాస్,అంజన్న,లక్ష్మీ నారాయణ,పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాలలో భద్రత చర్యలు చేపట్టాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామివారి గుట్ట కింద అర్ధరాత్రి జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 17 శాశ్వత దుకాణాలు, 15 తోపుడు బండ్లు పూర్తిగా కాలిపోయి లక్షలాది రూపాయల ఆస్తి నష్టం వాటిల్లడంతో రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. ఈ పుణ్యక్షేత్రంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం, (ఫైర్ సేఫ్టీ) చర్యలు తీసుకోకపోవడం, ఆవరణలో తగిన ముందస్తు జాగ్రత్తలు లేకపోవడమే ఈ దుర్ఘటనకు కారణమని, అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదని, ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు స్పందించి, సర్వస్వం కోల్పోయిన బాధితులకు తక్షణమే పూర్తిస్థాయి పరిహారం అందించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా చర్యలు చేపట్టాలని రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు.

## అంగరంగ వైభవంగా తీజ్ వేడుకలు



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం** నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా లో ఆదివారం తీజ్ పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముగింపు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. డీజే ఆటా పాటలతో గిరిజన సాంప్రదాయ వస్త్రాలతో నృత్యాలు చేశారు. మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో ఘనంగా భారీ ప్రదర్శన నిర్వహించారు. ముగింపు సందర్భంగా దేవాలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. పంచాయతీ సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి-ధీరావత్ రాధాకృష్ణమూర్తి దంపతులు అమ్మవారికి వస్త్రాలు సమర్పించి, మొక్కులు చెల్లించగానే అదేసమయంలో వర్షం పడటంతో గిరిజనుల సంబురాలు అంబరాన్నింటాయి.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోబ్రియా నాయక్, ధీరావత్ రాధాకృష్ణమూర్తి,సీతా నాయక్, గిరి నాయక్ గిల నాయక్ కోటేశ్వరరావు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటింటికీ వెళ్లి ఓటరు సర్వే.. ఎన్యూమరేషన్ ఫారమ్‌లపై అవగాహన కల్పించిన కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్ గౌడ్



**బాలానగర్, జూలై 26(క్రైమ్ మిర్రర్):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసాపేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్, దిల్ కుష్ నగర్, బాలానగర్ కమాన్ ప్రాంతాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విస్తృతంగా నిర్వహించారు. బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి సర్వే నిర్వహించడంతో పాటు ఎన్యూమరేషన్ ఫారమ్‌లపై అవగాహన కల్పించారు. ఆదివారం ఎక్కువ మంది ఓటర్లు ఇళ్లలోనే అందుబాటులో ఉండటంతో ఈ అవకాశాన్ని వినియోగించుకుని వారి వద్దకు వెళ్లిన నాయకులు, ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఓటర్ల వివరాలను సేకరిస్తూ అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. సర్వేలో భాగంగా ప్రతి ఓటరిని కలిసి ఎన్యూమరేషన్ ఫారమ్ అందిందా?, నింపిన ఫారమ్‌ను సంబంధిత బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ)కు సమర్పించారా? అనే అంశాలపై ఆరా తీశారు. ఫారమ్‌లు అందని వారికి వాటి ప్రాముఖ్యతను వివరించి, వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి ఫారమ్‌లు పొందాలని సూచించారు. ఇంకా ఫారమ్‌లు నింపని వారు ఆలస్యం చేయకుండా పూర్తి చేసి తమ పరిధిలోని బీఎల్‌ఓకు సమర్పించాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు సక్రమంగా నమోదై ఉండటం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఓటు హక్కు వినియోగానికి ఇది అత్యంత కీలకమని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజలు ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయకుండా చురుకుగా పాల్గొని ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సందేహాలుంటే స్థానిక బీఎల్‌ఓలను లేదా కాంగ్రెస్ నాయకులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ప్రతినిధులు పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## జనతా గ్యారేజ్ మెకానికల్ పాపగల మహేష్ జన్మదిన వేడుకలు



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 26(క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన జనతా గ్యారేజ్ మెకానికల్ పాపగల మహేష్ జన్మదిన వేడుకలను వారి మిత్ర బృందం ఘనంగా జన్మదిన వేడుకలను చౌటుప్పల్ లో నిర్వహించారు. అనంతరం ఆయనను సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడులను మరెన్నో జరుపుకోవాలని మిత్ర బృందం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి మిత్రులు ఆరెగూడెం ఉపసర్పంచ్ నిమ్మల సత్యనారాయణ గౌడ్, బిల్ల కంటి సుధీర్ కుమార్,యాట రమేష్, ఎల్లంకి వెంకటేష్, చిలువేరు శివకుమార్, రాపర్తి కరుణాకర్,రాచకొండ మనోజ్, , కస్తూరి లింగస్వామి, పిట్ట కృష్ణ,ఉప్పు కృష్ణ తదితరులు పాల్గొన్నారు